క్లుప్తంగా

12 నుంచి విగ్రహ ప్రతిష్ఠ ఉత్సవాలు

కల్లూరు: కల్లూరు అర్బన్ పరిధి పందిపాడులో ఈ నెల 12 నుంచి 16వ తేదీ వరకు విగ్రహ ప్రతిష్ఠ ఉత్సవాలు చేపడుతున్నట్లు గ్రామ పెద్దలు, భక్త బృందం సభ్యులు తెలిపారు. శివ పరివార, రామపరివార సహిత హనుమత్ దేవతా, నాగ దేవతా ధ్వజ ప్రతిష్ఠ చేపడుతున్నట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయా తేదీల్లో ప్రతి రోజూ ప్రత్యేక పూజా కార్యక్రమాలు, హోమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు.

ఘనంగా ఉరుసు



ప్రార్థనలు చేస్తున్న పీఠాధిపతులు

కోడుమూరు రూరల్: కోడుమూరులోని కొండపై వెలసిన హజ్రత్ సయ్యద్ జలాలుద్దీన్ ఖాద్రీ ఔలియా 423 ఉరుసు ఉత్సవాలను గురువారం ఘనంగా నిర్వహించారు. ఉత్సవాలను పురస్కరించుకుని మధ్యాహ్నం గ్రామ సర్పంచు భాగ్యరత్న, మాజీ సర్పంచు కేశ రాంబాబు దంపతులు స్వామి వారి దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. వారికి పీఠాధిపతులు సయ్యద్ సాబిర్ ఖాద్రీ, సయ్యద్ తహేర్ మెహినుద్దీన్ ఖాద్రీ స్వామి వారి ఆశీస్సులను అందజేసి వారి చేతుల మీదుగా అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభింపజేశారు. శుక్రవారం జరిగే కిస్తీ కార్యక్రమంతో ఉత్సవాలు ముగుస్తాయని పీఠాధిపతులు తెలియజేశారు.

పాఠశాలల నిర్వహణపై శ్రద్ధ వహించాలి



పాఠశాలలో రికార్డులు పరిశీలిస్తున్న ఎంఈఓ

సి.బెళగల్: పాఠశాలల నిర్వహణలో హెచ్ఎంలు, ఉపాధ్యాయులు శ్రద్ధ వహించాలని ఎంఈఓ జ్యోతి అన్నారు. గురువారం ఆమె మండల పరిధిలోని కొత్తకోట రెగ్యులర్ ప్రాథమిక పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాల పరిసరాలు, రికార్డులను, ఉపాధ్యాయులు, విద్యార్థుల హాజరును పరిశీలించి, రికార్డుల నిర్వహణపై టీచర్లకు సూచనలు చేశారు. అదేవిధంగా జరుగుతున్న ఎఫ్ఏ- 3 పరీక్షలను పరిశీలించి, విద్యార్థులకు ఆయా పాఠ్యాంశాలలో ప్రశ్నలు వేసి సమాధానాలు రాబట్టారు. అనంతరం పాఠశాలలో అమలవుతున్న జగనన్న గోరుముద్ద పథకాన్ని పరిశీలించి విద్యార్థులతో కలిసి భోజనం రుచి చూశారు. భోజనంలో నాణ్యత, పరిశుభ్రతను పాటించాలని టీచర్లకు, భోజన నిర్వాహకులకు సూచించారు. కార్యక్రమంలో సీఆర్పీ మాదన్న ఉన్నారు.

నివాళి

కర్నూలు (న్యూటౌన్): కర్నూలు మండలం రేమట గ్రామానికి చెందిన వైఎస్సార్సీపీ కార్యకర్త ఆనంద్ తండ్రి దేవదానం అనారోగ్యంతో మృతి చెందాడు. కోడుమూరు ఎమ్మెల్యే డాక్టర్ జరదొడ్డి సుధాకర్ గురువారం గ్రామానికి వెళ్లి మృతదేహం వద్ద పూలమాలల వేసి నివాళులర్పించారు.

'ఫ్యామిలీ ఫిజీషియన్'ను సద్వినియోగం చేసుకోండి



మాట్లాడుతున్న డాక్టర్ జగదీష్ చంద్రారెడ్డి

గడివేముల: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఫ్యామిలీ ఫిజీషియన్ కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని నంద్యాల జిల్లా నోడల్ అధికారి జగదీష్ చంద్రారెడ్డి అన్నారు. గురువారం ఆయన మండల పరిధిలోని బిలకల గూడూరు గ్రామంలో జరుగుతున్న ఫ్యామిలీ ఫిజీషియన్ కాన్సెప్ట్ కార్యక్రమాన్ని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఫ్యామిలీ ఫిజీషియన్ కార్యక్రమాన్ని వైద్య సిబ్బంది సమర్థవంతంగా అమలు చేయాలని కోరారు. ఎవరైనా నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. డాక్టర్ తేజస్విని, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

817 క్యూసెక్కుల నీటి విడుదల

గూడూరు: సుంకేసుల రిజర్వాయర్ నుంచి కేసీ కాల్వకు 817 క్యూసెక్కుల నీటిని విడుదల చేశామని గురువారం డ్యామ్ అధికారులు తెలిపారు. రిజర్వాయర్‌కు 720 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో ఉందని, జలాశయంలో 0.782 టీఎంసీల నీరు నిల్వ ఉందని వారు పేర్కొన్నారు.

నాణ్యత ప్రమాణాలు పాటించాలి

గూడూరు రూరల్: మండల వ్యాప్తంగా ఆయా పాఠశాలల్లో చేపట్టిన నాడు-నేడు పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని ఎంఈఓ సునీలమ్మ పేర్కొన్నారు. పెంచికలపాడులోని పాఠశాలలో జరుగుతున్న అభివృద్ధి పనులను గురువారం ఆమె పరిశీలించారు. రెండవ విడత నాడు-నేడు కింద మండల వ్యాప్తంగా 20 పాఠశాలల్లో అభివృద్ధి పనులు చేపట్టామన్నారు. అదనపు తరగతి గదులు, టాయిలెట్లు, ప్రహరీలు, గదుల మరమ్మతులు, తదితర పనులు చురుగ్గా కొనసాగుతున్నాయన్నారు. రానున్న విద్యా సంవత్సరంలోపు పనులను పూర్తి చేయాలని హెచ్ఎంలకు ఆమె సూచించారు.

గ్రామాల అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయం

- ఎమ్మెల్యే డాక్టర్ సుధాకర్
- కొత్తకోటలో 'గడపగడపకు మన ప్రభుత్వం'

సి.బెళగల్: గ్రామాల అభివృద్ధే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం గడప గడపకు మన ప్రభుత్వ కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా చేపడుతోందని కోడుమూరు ఎమ్మెల్యే డాక్టర్ సుధాకర్ అన్నారు. గురువారం ఆయన మండలంలోని కొత్తకోట గ్రామంలో అధికారులు, ప్రజాప్రతినిధులతో కలిసి గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఎమ్మెల్యేకు గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆయన ఇంటింటికీ తిరుగుతూ.. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను, ఆయా ఇళ్లకు ఇప్పటి వరకు చేకూరిన లబ్ధిని వివరించారు. లబ్ధిదారులకు సంక్షేమ క్యాలెండర్లను అందించారు. ప్రజల సమస్యలను అడిగి తెలుసుకొని వాటిని వీలైంత త్వరగా పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గ్రామస్తులతో మాట్లాడుతూ..ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అధికారం చేపట్టాక రాష్ట్రంలో సుపరిపాలన సాగుతోందని, సంక్షేమ పథకాలతో ప్రతి కుటుంబానికీ దాదాపు లక్ష నుంచి మూడు లక్షల రూపాలయ వరకు లబ్ధి చేకూరిందన్నారు. ప్రజలకు పెద్ద ఎత్తున సంక్షేమ ఫలాలు నేరుగా ఇళ్లకే చేరుతున్నాయన్నారు. అదేవిధంగా గ్రామాలను ప్రభుత్వం అన్నిరకాలుగా అభివృద్ధి చేస్తోందన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ బొంతల మునెప్ప, గ్రామ సర్పంచ్ శ్రీనివాసులు, ఎంపీటీసీ సభ్యులు మనిమోహన్‌రెడ్డి, వీరన్నగౌడ్, సీఐ శ్రీధర్, తహసీల్దార్ శివశంకర్‌నాయక్, ఈఓఆర్డీ సందీప్, ఎస్ఐ పీరయ్య, ఆర్‌డబ్ల్యూఎస్, విద్యుత్, హౌసింగ్



కొత్తకోట గ్రామంలో ప్రభుత్వ పథకాలను లబ్ధిదారులకు వివరిస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ సుధాకర్

ఏఈలు గోనేనాయక్, సుకుమార్, సుమంత్, ఏఓ మల్లేష్‌కుమార్, పంచాయతీ కార్యదర్శి వలిబేగ్, వీఆర్వో గౌరి, వైఎస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

గడ్డివాముల దగ్ధం

కోడుమూరు రూరల్: మండలంలోని లద్దగిరి గ్రామంలో ప్రమాదవశాత్తు నిప్పంటుకుని రెండు గడ్డివాములు దగ్ధమైన సంఘటన గురువారం సాయంత్రం చోటు చేసుకుంది. వివరాలిలా ఉన్నాయి. లద్దగిరికి చెందిన కురువ మద్దయ్య, ఎల్లా రాములకు సంబంధించి గడ్డివాములకు ప్రమాదవశాత్తు నిప్పంటుకుంది. మంటలను ఆర్పేందుకు చుట్టు పక్కల వారితో కలిసి ప్రయత్నిస్తూనే కోడుమూరు అగ్నిమాపక సిబ్బందికి సమాచారం ఇచ్చారు. అగ్ని మాపక సిబ్బంది గ్రామానికి చేరుకుని మంటలను ఆర్పివేశారు. అయితే అప్పటికే గడ్డివాములు పూర్తిగా కాలిపోవడంతో బాధితులకు రూ.50 వేల వరకు నష్టం వాటిల్లింది.

పార్కు స్థలాన్ని సంరక్షించండి

కల్లూరు: కల్లూరు అర్బన్ నాలుగవ తరగతి ఉద్యోగుల కాలనీలో ఉన్న పార్కు స్థలాన్ని సంరక్షించాలని కాలనీ హౌస్ ఓనర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు నాగరాజు ఆధ్వర్యంలో గురువారం రాత్రి మేయర్ క్యాంపు కార్యాలయంలో మేయర్ బీవై రామయ్యను కలసి వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో ప్రసాద్, కృష్ణారెడ్డి, జేమ్స్, రాజారెడ్డి, ప్రమీల ఉన్నారు.

ప్రసాద్... నీ సంకల్పం అందరికీ స్ఫూర్తి

కల్లూరు: ప్రసాద్... నీ సంకల్పం, పోరాట పటిమ ప్రతి ఒక్కరికీ స్ఫూర్తి అంటూ నగర మేయర్ బీవై రామయ్య అభివర్ణించారు. ఏపీకి ప్రత్యేక హోదా, విశాఖపట్నానికి రైల్వే జోన్ ఇవ్వాలనే డిమాండ్‌తో ఇచ్ఛాపురానికి చెందిన నెయ్యల ప్రసాద్ అనే దివ్యాంగుడు 2018 డిసెంబర్‌లో సైకిల్ యాత్ర ప్రారంభించారు. రాష్ట్రంలోని మొత్తం 12 ఉమ్మడి జిల్లాలోని 192 మండలాల్లో ప్రజా ప్రతినిధులను, నాయకులను కలిసినట్లు ప్రసాద్ పేర్కొన్నారు. మధ్యలో కోవిడ్ వలన కొన్నాళ్లు వాయిదా పడిన తిరిగి మళ్లీ సైకిల్ యాత్ర మొదలు పెట్టారు. గురువారం నగర మేయర్ రామయ్యను ఆయన క్యాంపు కార్యాలయంలో కలిశారు. ఈ సందర్భంగా ప్రసాద్‌కు మేయర్ సంఘీభావం తెలిపారు. మేయర్ మాట్లాడుతూ.. రాష్ట్రానికి ప్రత్యేక హోదా, విశాఖకు రైల్వే జోన్ కోసం వైఎస్సార్సీపీ ఆది నుంచి పోరాటం చేస్తుందన్నారు. రాష్ట్ర విభజన హామీలన్ని నెరవేర్చాలని కేంద్రంపై సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ఒత్తిడి



సైకిల్ యాత్ర చేస్తున్న నెయ్యల ప్రసాద్‌తో మాట్లాడుతున్న మేయర్ బీవై రామయ్య

తెస్తున్నారన్నారు. ఫలితంగా గత ఏడాదిలో హామీల అమలుకు కేంద్రం ఒక కమిటీ వేసిందని గుర్తు చేశారు. ప్రస్తుతం పార్లమెంట్‌లో జరుగుతున్న బడ్జెట్ సమావేశాల్లో ఎంపీ విజయసాయిరెడ్డి గళం విప్పారని తెలిపారు. నాడు కాంగ్రెస్, నేడు బీజేపీల ధోరణిని వైఎస్సార్సీపీ ఎంపీలు పార్లమెంట్ వేదికగా ఎండగడుతున్నారన్నారు.

ఈ-కేవైసీ చేయించుకోండి

గడివేముల: రబీ సీజన్‌లో పంటలు సాగు చేసిన ప్రతి రైతు ఈ- కేవైసీ చేయించుకోవాలని మండల వ్యవసాయ అధికారి హేమసుందర్ రెడ్డి సూచించారు. గురువారం మండల పరిధిలోని పెసర వాయి గ్రామంలో జరుగుతున్న పంట నమోదు కార్యక్రమాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఏఓ మాట్లాడుతూ మండలంలో 11,832 ఎకరాల్లో 3176 మంది రైతులు పంటలు సాగు చేశారన్నారు. పంటలు సాగు చేసిన ప్రతి ఒక్కరూ స్థానిక రైతు భరోసా కేంద్రాల్లో వేలిముద్రలు వేయాలన్నారు. మండలంలో ఇప్పటివరకు 1,878 మంది మాత్రమే వేలిముద్రలు వేశారని, మిగతా వారు కూడా వేలిముద్రలు వేసి వ్యవసాయ సిబ్బందికి సహకరించాలన్నారు.

కోలుకోలేక మహిళ మృతి

పాణ్యం: గడివేముల మండలం కొరటమద్ది గ్రామానికి చెందిన ఓ మహిళ రోడ్డు ప్రమాదంలో గాయపడి కోలుకోలేక మృతి చెందినట్లు ఎస్ఐ సుధాకర్‌రెడ్డి గురువారం తెలిపారు. వివరాలు.. కొరటమద్దికి చెందిన కొమ్ము సులోచన, ఆమె భర్త వెంకటేశ్వర్లు కుమార్తెతో కలిసి ఈ నెల 7న కొణిదేడు గ్రామంలో జరిగిన ఓ శుభకార్యానికి బైక్‌పై వెళ్లి తిరిగి వస్తున్నారు. ఈ క్రమంలో కొండజుటూరు గ్రామ రోడ్డుపై జంగిపిల్లి అడ్డు రావడంతో బైక్ సడన్ బ్రేక్ వేయడంతో కొమ్ము సులోచన కిందపడి తలకు గాయమైంది. చికిత్స నిమిత్తం ప్రభుత్వ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి అక్కడి నుంచి మెరుగైన వైద్యం కోసం శాంతిరాం ఆసుపత్రికి తీసుకెళ్లారు. అక్కడ చికిత్స పొందుతూ కోలుకోలేక మృతి చెందింది. మృతురాలికి ఇద్దరు కుమార్తెలు, కుమారుడు ఉన్నారు. కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

గర్భిణులకు మెరుగైన సేవలు అందించాలి

- డీఐఓ డాక్టర్. ప్రవీణ్‌కుమార్

ఓర్వకల్లు: గర్భిణులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా వ్యాధి నిరోధక టీకాల అధికారి(డీఐఓ) డాక్టర్.ప్రవీణ్‌కుమార్ అన్నారు. గురువారం మండల కేంద్రమైన ఓర్వకల్లు సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని ఆయన సందర్శించారు. ఆరోగ్య కేంద్రంలో అమలవుతున్న ప్రధాన మంత్రి సురక్షిత మాతృత్వ అభియాన్ కార్యక్రమాన్ని తనిఖీ చేశారు. గర్భవతుల మాతా శిశు సంరక్షణ కార్డును పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గర్భిణులకు ఆల్ట్రా సౌండ్ స్కానింగ్ చేసి, వారి ఆరోగ్య పరిస్థితులకు అనుగుణంగా వైద్య సేవలు అందించాలని పేర్కొన్నారు. గర్భిణులకు హీమోగ్లోబిన్, బ్లడ్ షుగర్, బ్లడ్ గ్రూపింగ్, హెచ్ఐవీ, వీడీఆర్ఎల్ వంటి పరీక్షలు తప్పనిసరిగా చేయాలని వైద్య సిబ్బందికి సూచించారు. రక్తహీనత ఉన్నవారికి ఐరన్ సుక్రోజ్ మాత్రలు ఇవ్వడంతోపాటు వారి తీసుకోవాల్సిన జాగ్రత్తల



వైద్యులతో మాట్లాడుతున్న డాక్టర్ ప్రవీణ్‌కుమార్

గురించి తెలియజేశారు. అనంతరం నన్నూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జరుగుతున్న వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమంలో పాల్గొని, ఫ్యామిలీ ఫిజీషియన్ కాన్సెప్ట్(ఎఫ్‌పీసీ) కార్యక్రమాన్ని తనిఖీ చేశారు. అనంతరం గ్రామంలో ఆరోగ్యశ్రీ ద్వారా వైద్యం పొందిన గృహాలను సందర్శించి, వారి ఆరోగ్య పరిస్థితులను తెలుసుకున్నారు. కార్యక్రమంలో ప్రాజెక్టనిస్టు ఖలీల్, వైద్యాధికారి డాక్టర్ నాగరాజు, పీహెచ్ఎన్ విజయలక్ష్మి, హెడ్ నర్స్ అన్నమ్మ, వైద్య, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

రేపు హజరత్ మౌలాలి సాహెబ్ ఉరుసు

కర్నూలు (న్యూటౌన్): కర్నూలు మండలం దిన్నెదేవరపాడు కొండపై వెలసిన హజరత్ మౌలాలి సాహెబ్ ఉరుసు మహోత్సవం ఈ నెల 11 నుంచి నిర్వహించనున్నట్లు ముతవల్లీ పి మౌలాలి గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. శనివారం రాత్రి 9.30 గంటలకు గంధం కార్యక్రమం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కోడుమూరు శాసన సభ్యులు డాక్టర్ జరదొడ్డి సుధాకర్ హాజరవుతారన్నారు. 12న కిస్తీలు సందర్భంగా భక్తులకు భోజన వసతి, సాయంత్రం 4.30గంటలకు కిస్తీలు, ఖవ్వాలి గానం ఉంటుందన్నారు. 13వ తేదీ సోమవారం ఉదయం 8 గంటలకు జియారత్ ఫాతెహాలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.

కృష్ణానగర్‌లో..

కల్లూరు: కల్లూరు అర్బన్ పరిధి కృష్ణానగర్‌లో ఉన్న హజరత్ మౌలాలి ఆలి సాహెబ్ ఉరుసు ఈ నెల 11,



దిన్నెదేవరపాడులో కొండపై వెలసిన హజరత్ మౌలాలి సాహెబ్ దర్గా

12, 13 తేదీలలో జరుగుతుందని నిర్వాహకులు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. 11వ తేదీ శనివారం మయూరి హోమ్స్‌లో గంధము, 12న ఉదయం జెండా మహోత్సవం, రాత్రి ఖవ్వాలి గానము, అంతకు ముందు భక్తులకు అన్నదానం, 13న జియారత్ ఫాతెహాలు జరుగుతాయన్నారు.

గ్రామాల పరిశుభ్రతే లక్ష్యంగా పనిచేయాలి



మాట్లాడుతున్న డీపీఓ నాగరాజనాయుడు

కోడుమూరు: గ్రామాల పరిశుభ్రతే లక్ష్యంగా పంచాయతీ, గ్రామ సచివాలయ సిబ్బంది పనిచేయాలని డీపీఓ నాగరాజనాయుడు సూచించారు. గురువారం మండలంలోని లద్దగిరిలో నిర్వహించిన లోకల్ ట్రెనింగ్ సెంటర్లకు సంబంధించిన డివిజన్ స్థాయి శిక్షణా కార్యక్రమంలో డీపీఓ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కర్నూలు జిల్లాలోని ఆదోని, కర్నూలు, పత్తికొండ డివిజన్‌లలో లద్దగిరి, పత్తికొండ, హెచ్.మురవని గ్రామ పంచాయతీలు స్థానిక శిక్షణా కేంద్రాలుగా గుర్తించబడ్డాయన్నారు. ఈ శిక్షణా ముఖ్య ఉద్దేశం గ్రామాలను పరిశుభ్రంగా ఉంచేందుకు పాటించాల్సిన నిబంధనలు, గ్రామాల్లో తడి, పొడి చెత్తను సేకరించి తద్వారా వర్మీకంపోస్టు ఎరువును ఉత్పత్తి చేసి గ్రామ పంచాయతీలు అభివృద్ధి బాటలో నడిచేందుకు ఆదాయాన్ని పెంపొందించుకోవడం అన్నారు. కావున శిక్షణకు హాజరైన వారంతా గ్రామాల అభివృద్ధికి అవసరమైన ప్రణాళికలను రూపొందించుకునేందుకు మెలకువలు తెలుసుకోవాలని డీపీఓ సూచించారు. కార్యక్రమంలో డీఎల్‌పీఓలు తిమ్మక్క, శ్రీకాంత్ చౌదరి, ఇన్‌చార్జ్ ఎంపీడీఓ మంజుల, వెల్దుర్తి ఈఓఆర్డీ నరసింహులు, పీఎస్‌లు వెంకటేశ్వర్లు, ఐపిరెడ్డి, ఆయా డివిజన్ల టెక్నికల్ కో ఆర్డినేటర్లు, ఇంజినీరింగ్ అసిస్టెంట్లు, అగ్రికల్చర్, వెటర్నరీ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

పేదల అభ్యున్నతే ప్రభుత్వ లక్ష్యం

- పాణ్యం ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి
- 35వ వార్డులో 'గడప గడపకు మన ప్రభుత్వం'

కల్లూరు: రాష్ట్రంలోని పేదల అభ్యున్నతే లక్ష్యంగా ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పరిపాలన చేస్తున్నారని వైఎస్సార్సీపీ నంద్యాల జిల్లా అధ్యక్షుడు, పాణ్యం ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి అన్నారు. గురువారం కల్లూరు అర్బన్ 35 వార్డు 89వ వార్డు సచివాలయం పరిధిలో అయ్యప్ప నగర్, చింతలముని నగర్‌లలో స్థానిక కార్పొరేటర్ సాపురు మాధురి, వార్డు ఇన్‌చార్జ్ సాపురు వీరయ్య ఆధ్వర్యంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ప్రతి ఇంటికీ తిరుగుతూ అందరిని ఆప్యాయంగా పలకరిస్తూ ప్రభుత్వ సంక్షేమ పథకాల లబ్ధి వివరించారు. లబ్ధిదారులకు సంక్షేమ క్యాలెండర్లను అందజేశారు. ప్రజల సమస్యలను తెలుసుకునేందుకే వీ మద్దకు వచ్చామని, ఏమైనా సమస్యలు ఉంటే తెలియజేయాలని కోరారు. వలంటీర్లు, సచివాలయ సిబ్బంది సకాలంలో పథకాలు అందిస్తున్నారా? లేదా? ఆరా తీశారు. ప్రజలు విన్నవించుకున్న సమస్యలను సావధానంగా విన్న ఎమ్మెల్యే వాటిని పరిష్కరించాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ..ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి కులాలకు, రాజకీయాలకు, వర్గాలకు, మతాలకు, పార్టీలకు అతీతంగా అర్హతే ప్రామాణికంగా పేద ప్రజలందరికీ సంక్షేమ పథకాలు అందిస్తున్నారన్నారు. అర్హులై ఉండి పథకాలు రాని ఉంటే తనకు తెలియజేయాలన్నారు. గత టీడీపీ పాలనకు నేడు ముఖ్యమంత్రి జగన్ అందిస్తున్న అవినీతి రహిత పాలనకు తేడాను గమనించాలన్నారు. కార్యక్రమంలో నాయకులు సందేపోగు శివ, శివారెడ్డి, సుబాన్, వీరేష్, వలి, ఆనంద్, ప్రసాద్, పలువురు కార్పొరేటర్లు తదితరులు పాల్గొన్నారు.



చింతలముని నగర్‌లో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి

సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

ముఖ్యమంత్రి సహాయ నిధి కింద నియోజకవర్గంలోని మొత్తం 19 మందికి మంజూరైన రూ.23,21,000 చెక్కులను ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి స్వగృహంలో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి విద్యా, వైద్యానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నారని చెప్పారు.



సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే కాటసాని

గృహ నిర్మాణాలు పూర్తి చేయాలి

ఓర్వకల్లు: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నవరత్నాలు పేదలందరికీ ఇళ్లు కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వం మంజూరు చేసిన ఇళ్ల నిర్మాణాలను గడువులోగా పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని హౌసింగ్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ రామచంద్రారెడ్డి అధికారులను ఆదేశించారు. గురువారం సాయంత్రం ఆయన నన్నూరు జగనన్న హౌసింగ్ లేఅవుట్‌ను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం స్థానిక హౌసింగ్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రామచంద్రారెడ్డి మాట్లాడుతూ.. జిల్లాలోని ప్రతి హౌసింగ్ లేఅవుట్‌లో మంజూరైన ఇళ్ల నిర్మాణాలను వచ్చే ఉగాది పర్వదినం నాటికి పూర్తయ్యేలా లబ్ధిదారులను ప్రోత్సహించాలని సూచించారు. ఇప్పటి వరకు ఎంత మందికి ఇళ్లు మంజూరు చేశారు?. ఎంత మంది నిర్మాణాలు పూర్తి చేశారు? అని ప్రశ్నించారు. నిర్మాణాలు మొదలు పెట్టని వారు ఎంత మంది ఉన్నారని తెలుసుకున్నారు. మొదలు పెట్టని లబ్ధిదారులను పిలిపించుకొని వారి అభిప్రాయాలు



గృహ నిర్మాణాలను పరిశీలిస్తున్న ఈడీ రామచంద్రారెడ్డి

తెలుసుకోవాలన్నారు. ఒకవేళ వారికి ఇళ్లు అవసరం లేదనుకుంటే వాటిని రద్దు చేసి, అవసరమైన వారికి కేటాయించాలని సూచించారు. కార్యక్రమంలో హౌసింగ్ ప్రాజెక్టు డైరెక్టర్ వెంకటనారాయణ, ఈఈ నాగరాజు, ఏఈ రామయ్య తదితరులు పాల్గొన్నారు.

13న ఎస్ఐ నమూన పరీక్ష

కర్నూలు(సెంట్రల్): ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో ఈ నెల 13వ తేదీన ఎస్ఐ నమూన పరీక్షను నిర్వహించనున్నట్లు ఆ సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు శ్రీనివాసులు, కారుమంచి తెలిపారు. గురువారం సీపీఐ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ..పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న అభ్యర్థులు నమూనా పరీక్షలను రాయడం ద్వారా మెలకువలను తెలుసుకొని ప్రధాన పరీక్షలో సమయం వృథా కాకుండా ఉండే అవకాశం ఉంటుందన్నారు. అంతేకాక వారిలో భయాందోళన తొలగి మానసికంగా సిద్ధమవ్వచ్చన్నారు. పరీక్ష రాయదలుచుకున్న అభ్యర్థులు 9703177579, 9912470432 నంబర్లకు ఫోన్ చేసి రిజిస్ట్రేషన్ చేసుకోవాలని కోరారు.

కాలినడకన శ్రీశైలంకు...



భజన చేసుకుంటూ శ్రీశైలంకు వెళ్తున్న శివదీక్షా పరులు

గూడూరు: పట్టణంలో గురువారం శివదీక్షా పరులు కాలి నడకన శ్రీశైలం బయలుదేరారు. మహా శివరాత్రి పర్వ దినం రోజు శ్రీశైలంలో శివయ్యను దర్శనం చేసుకోవడానికి దాదాపు వంద మంది శివమాలధారులు స్థానిక నీల కంఠేశ్వరస్వామి ఆలయం నుంచి ఊరేగింపుగా వెళ్లారు.

ఇద్దరు వ్యక్తుల అరెస్ట్

కర్నూలు(అర్బన్): నగరంలోని జమ్మిచెట్టు ప్రాంతంలో మట్కా చీటీలు, సారాయి బాటిళ్లు అమ్ముతుండటంతో ఇద్దరు వ్యక్తులను అరెస్టు చేసినట్లు పోలీసులు తెలిపారు. స్థానిక చిత్తారి వీధికి చెందిన సయ్యద్ హబీబుల్లా, ఎస్.నాగప్ప వీధికి చెందిన చిట్కూరు బాలస్వామి అనే వ్యక్తులను అరెస్టు చేసి కేసు నమోదు చేసినట్లు ఒకటవ పట్టణ పోలీసులు చెప్పారు.



తిరుణాలలో గాజులు, పిల్లల ఆట వస్తువులను కొనుగోలు చేస్తున్న మహిళలు

తిరుణాల సందడి

కోడుమూరు రూరల్: కోడుమూరులో వెలసిన శ్రీచౌడేశ్వరీ దేవి తిరుణాల ఉత్సవాలు గురువారం జరిగిన వసంతోత్సవం కార్యక్రమంతో ఘనంగా ముగిసాయి. వారం రోజుల పాటు జరిగిన ఈ ఉత్సవాలను తిలకించేందుకు జిల్లా నలుమూలల నుంచి ప్రజలు భారీగా తరలివచ్చారు. ఈ సందర్భంగా స్థానిక తేరుబజార్‌లో వెలసిన గాజుల దుకాణాలు, మిఠాయి, పిల్లల ఆట వస్తువుల దుకాణాలు జనాల రద్దీతో సందడి సందడిగా మారాయి. ముఖ్యంగా తిరుణాలలో రంగురంగుల గాజుల కొనుగోళ్లకు మహిళలు అమితాసక్తి చూపడంతో దుకాణాలు కిటకిటలాడుతున్నాయి.

'పది'లో నూరు శాతం ఉత్తీర్ణత సాధించాలి

కోడుమూరు రూరల్: పదవ తరగతి పబ్లిక్ పరీక్షల్లో నూటికి నూరు శాతం విద్యార్థులు ఉత్తీర్ణత సాధించాలని ఎంఈఓ అనంతయ్య అన్నారు. గురువారం స్థానిక మోడల్ స్కూల్‌ను ఎంఈఓ తనిఖీ చేసి పాఠశాల రికార్డులను పరిశీలించడంతో పాటు, విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి స్వయంగా వారితో కూర్చొని భోజనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు ప్రతి రోజూ నాణ్యమైన భోజనం అందేలా చూడాల్సిన బాధ్యత ఉపాధ్యాయులదేనన్నారు. త్వరలో జరగనున్న పబ్లిక్ పరీక్షల దృష్ట్యా పది విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపాలని, విద్యార్థులంతా ఉత్తీర్ణత సాధించేలా చూడాలని



విద్యార్థులకు వడ్డిస్తున్న మధ్యాహ్న భోజనాన్ని పరిశీలిస్తున్న ఎంఈఓ అనంతయ్య

ప్రిన్సిపాల్ ఆశాజ్యోతి, ఉపాధ్యాయులకు సూచించారు. ఎవ్వరైనావిద్యార్థులు చదువులో వెనుకబడి ఉంటే వారికి ప్రత్యేక క్లాసులు నిర్వహించి పాసయ్యేలా చూడాలన్నారు.

క్రీడల్లో రాణించాలి

సి.బెళగల్: పాఠశాల స్థాయి నుంచే విద్యార్థులు క్రీడల్లో రాణించాలని మారందొడ్డి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హెచ్ఎం దామోదర్ అన్నారు. పాఠశాలకు చెందిన ఇద్దరు విద్యార్థులు రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన నేపథ్యంలో గురువారం వారిని అభినందించారు. ఈ సందర్భంగా హెచ్ఎం మాట్లాడుతూ.. 9వ తరగతి చదువుతున్న సోమేశ్వరి అండర్-14 కబడ్డీ పోటీల్లో, 10వ తరగతి చదువుతున్న మహబూబ్‌బాషా అండర్- 17 బాస్కెట్ బాల్ పోటీల్లో రాష్ట్ర జట్టుకు ఎంపికయ్యారని అన్నారు. సోమేశ్వరి చిత్తూరు జిల్లాలో, మహబూబ్ బాషా గుంటూరు జిల్లాలో శుక్రవారం



విద్యార్థులను అభినందిస్తున్న ఉపాధ్యాయులు

నుంచి జరగనున్న రాష్ట్ర స్థాయి పోటీలలో పాల్గొంటారని తెలిపారు. కాగా ఆ క్రీడాకారులతోపాటు పీఈటీ హైమావతిని హెచ్ఎం, ఉపాధ్యాయులు అభినందించి, శుభాకాంక్షలు తెలిపారు.